ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com
WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

వార్త న్యూస్ యాప్
డౌన్లోడ్ చేసుకోండి

DOWNLOAD
: fb.com/vaartha Digital

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
26-09-2025,శుక్రవారం

## సీడ్ బౌల్ ఆఫ్ ఇండియాగా ''తెలంగాణ''

.సుమారు లక్ష టన్నుల విత్తనం, రూ.2 వేల కోట్ల విలువతో ఎగుమతి అవుతోంది.



**హైదరాబాద్,సెప్టెంబర్26:**సీడ్ బౌల్ ఆఫ్ ఇండియాగా దేశంలోనే తెలంగాణ గుర్తింపుపొందిందని వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. భవిష్యత్తులో గ్లోబల్ సీడ్ క్యాపిటలా నిలుస్తుందన్నారు.హైదరాబాద్లో గురువారం మాట్లాడుతూ నాణ్యమైన విత్తనాల తయారీలో దేశంలోనే అగ్రస్థానంలో ఉందన్నారు.విత్తన ఉత్పత్తిలో అగ్రగామి తెలంగాణ ప్రతి ఏటా రాష్ట్రంలో ఉత్పత్తి అవుతున్న కోటి క్వింటాళ్ల విత్తనాలలో 75 లక్షల క్వింటాళ్లు వరి, 10 లక్షల క్వింటాళ్లు మొక్కజొన్న,చెప్పారు.ప్రస్తుతం దాదాపు 8 లక్షల ఎకరాల్లో విత్తన ఉత్పత్తి సాగుతో పాటు,3.5 లక్షల మంది రైతులు ప్రత్యక్షంగా ఉపాధి పొందుతున్నారని తెలిపారు.ప్రతి సంవత్సరం రూ.2 వేల కోట్ల విలువైన లక్ష టన్నుల విత్తనం రాష్ట్రం నుంచి ఎగుమతి అవుతుందని వెల్లడించారు. ప్రభుత్వం తీసుకుంటున్న కఠిన నిర్ణయాల వలన అంతర్జాతీయ మార్కెట్లో నాణ్యమైన తెలంగాణ విత్తనాలకు ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు.బాధితులకు బాసటగా ఇందిరమ్మ ఇళ్ల కాల్ సెంటర్నూనె గింజల సాగు–గేమ్ ఛేంజర్ ప్రస్తుతం రాష్ట్రంలో 1.30 లక్షల ఎకరాల్లో సాగుతున్న ఆయిల్ ఫామ్, మరింత విస్తరించి రాష్ట్ర అభివృద్ధికి గేమ్ ఛేంజర్ మారనుందని వివరించారు.నిజాయితీగా పనిచేసే విత్తన కంపెనీలను ప్రోత్సాహించడం,నకిలీ విత్తనాలనుంచి రైతులను రక్షిచడం రెండూ ముఖ్యమన్నారు.విత్తన చట్ట సవరణలు–కొత్త దిశలో అడుగులు ఈ లక్ష్యాల సాధనకు విత్తన చట్ట సవరణలు తీసుకొస్తున్నామని,ప్రస్తుతం అవి ముసాయిదా దశలో ఉన్నాయని వెల్లడించారు.విత్తన పరిశ్రమ సహకారాలు అవసరమైన అన్ని అందిస్తామన్నారు.వాతావరణ మార్పులకు తట్టుకునే కొత్త హైబ్రిడ్ల అభివృద్ధికి పరిశోధనలో పెట్టుబడులు పెంచాలని,ఆహార ధాన్యాలే కాకుండా ఉద్యానపంటలకు ముఖ్యంగా అధిక దిగుబడి ఇచ్చే కూరగాయ విత్తనాలను రూపొందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖ అడిషనల్ డైరెక్టర్,విత్తన కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# తెలంగాణకు రెండ్రోజుల వర్ష సూచన

.హైదరాబాద్‌లో రాత్రి మొదలైన వాన
.రహదారులు ముంచెత్తడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.
.తెలంగాణపై కుండపోత వర్షాలు కురుస్తున్నాయని వాతావరణ శాఖ తెలిపింది.
.లోతట్టు ప్రాంతాల ప్రజలను ముందుగానే సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సీఎం సూచించారు.



**హైదరాబాద్,సెప్టెంబర్26:**హైదరాబాద్ నగరంలో భారీ వర్షం జనజీవనాన్ని స్తంభింపజేసింది.గురువారం రాత్రి మొదలైన వాన శుక్రవారం ఉదయం వరకూ ఎడతెరిపి లేకుండా కురిసింది.దీంతో నగరంలోని పలు ప్రాంతాలు జలమయమైపోయాయి.రహదారులు ముంచెత్తడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.బంజారాహిల్స్,జూబ్లీహిల్స్,పంజాగుట్ట, అమీర్‌పేట,సికింద్రాబాద్,ఎల్బీనగర్ వంటి కీలక ప్రాంతాల్లో రోడ్లపై నీరు నిలిచిపోయింది. రోడ్డు రవాణా పూర్తిగా దెబ్బతింది.కోఠి,మొజంజాహీ మార్కెట్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో స్థానికులు ఇబ్బందులు పడ్డారు.బంగాళాఖాతంలో ఏర్పడిన ఆవర్తనం గురువారం నాటికి అల్పపీడనంగా మారింది.దీని ప్రభావంతో తెలంగాణపై కుండపోత వర్షాలు కురుస్తున్నాయని వాతావరణ శాఖ తెలిపింది.శుక్రవారం నాటికి ఇది వాయుగుండంగా మారి శనివారం నాటికి దక్షిణ ఒడిశా–ఉత్తరాంధ్ర తీరం మీదుగా విదర్భ వైపు కదిలే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.రాబోయే రోజుల్లో వర్షాలు వాతావరణ శాఖ అంచనా ప్రకారం శుక్రవారం, శనివారం రాష్ట్రవ్యాప్తంగా భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఈ కారణంగా పలు జిల్లాలకు హెచ్చరికలు జారీ చేశారు.శుక్రవారంఆదిలాబాద్,ఆసిఫాబాద్,మంచిర్యాల,నిర్మల్,నిజామాబాద్, భూపాలపల్లి,ములుగు,కొత్తగూడెం,వరంగల్ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంటూ ఎల్లోఅలర్ట్ ప్రకటించారు.శనివారంమాత్రంనిర్మల్,నిజామాబాద్,వికారాబాద్,సంగారెడ్డి,మెదక్,కామారెడ్డి, మహబూబ్‌నగర్‌జిల్లాల్లో అతిభారీ వర్షాలుకురిసే అవకాశముందని ఆరెంజ్‌అలర్ట్‌ప్రకటించారు.వాతావరణ శాఖ హెచ్చరికలపై ప్రభుత్వం తక్షణమే స్పందించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు.అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.కీలక ఆదేశాలు లోతట్టు ప్రాంతాల ప్రజలను ముందుగానే సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సీఎం సూచించారు. >>2



## అసెంబ్లీకి ఎమ్మెల్యేల గైర్హాజరుపై సిఎం సీరియస్

**విజయవాడ,సెప్టెంబర్26:**ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ వర్షాకాల సమావేశాలు కొనసాగుతున్నాయి. ఈ సమయంలో ఎమ్మెల్యేలు వ్యవహరిస్తున్న తీరుపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.అసెంబ్లీ సమావేశాలకు లేటుగా హాజరై.కొద్దిసేపు సభలో ఉండి.ఆ వెంటనే ఎమ్మెల్యేలు తిరిగి వెళ్లిపోతున్నారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గమనించి.వారిపై సీరియస్ అయ్యారు.గురువారం అసెంబ్లీ ప్రారంభమయ్యే సమయానికి.సభలో కేవలం 30 మంది ఎమ్మెల్యేలు మాత్రమే ఉన్నారు. విషయాన్ని సిఎం చంద్రబాబు గమనించి.ఎమ్మెల్యేల హాజరుపై చీఫ్ వీప్ జివి ఆంజనేయులును ఆరా తీశారు.ఆయన వెంటనేఅసెంబ్లీ లోని వీప్లను అప్రమత్తం చేశారు.హాజరుకాని ఎమ్మెల్యేలకు సైతం విప్లుదీంతో అప్పటికప్పుడు అసెంబ్లీకిహాజరుకావాలంటూ సుమారు 15 మంది ఎమ్మెల్యేలను ఆదేశించారు. అలాగే ఈ అసెంబ్లీ సమావేశాలకు హాజరుకాని ఎమ్మెల్యేలకు సైతం విప్ల ఫోన్లు చేసి ఎందుకు హాజరు కాలేదంటూ ప్రశ్నిస్తున్నారు.ప్రజా సమస్యలు.. రాష్ట్రాభివృద్ధిపై చర్చించేందుకు అసెంబ్లీ చక్కటి వేదిక అని సిఎం చంద్రబాబు నాయుడు నమ్ముతారు.అందుకే ఆయన ఈ సమావేశాలకు క్రమం తప్పకుండా హాజరువుతారు. ఆ క్రమంలోనే అసెంబ్లీ సమావేశాలకు హాజరుకావాలంటూ వైఎస్సార్సీపి అధినేతతోపాటు ఆ పార్టీ ఎమ్మెల్యే లకు ఆయన కీలక సూచన చేశారు.అలాంటిది ఎమ్మెల్యేలు సైతం అసెంబ్లీ సమావేశాలకు ఇలా వచ్చి అలా వెళ్లిపోవడం పట్ల ఆయన తీవ్ర అసహనం వ్యక్తంచేశారు.

# మేకిన్ ఇండియా లక్ష్యాలు ఏవీ?



**న్యూఢిల్లీ,సెప్టెంబర్25:**మోదీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలపై ఇప్పటివరకు తీవ్ర విమర్శలు వచ్చాయి.ఈ జాబితాలో మేకిన్ ఇండియా స్కీమ్ కూడా చేరింది.దేశీయ ఉత్పత్తులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో 2014లో ప్రారంభించిన ఈ పథకం ఇప్పుడు 11 ఏళ్ల పూర్తిచేసుకుంది. కానీ ఆశించిన ఫలితాలు మాత్రం కనిపించలేదని పారిశ్రామికవేత్తలుచెబుతున్నారు.2014లో ఘనంగా ప్రారంభమైన ఈ స్కీమ్‌కు భారీ అంచనాలు పెట్టారు.తయారీ రంగంలో1214 శాతంవృద్ధి,జీడీపీలో 25 శాతం వాటా,10 కోట్ల ఉద్యోగాలు సృష్టి వంటి పెద్ద లక్ష్యాలు నిర్దేశించారు.కానీ గడిచిన 11 ఏళ్లలో ఇవి ఏవీ నెరవేరలేదు.201314 నుండి ఇప్పటివరకు తయారీ రంగంలో వృద్ధిరేటు 6 శాతందాటలేదు.జీడీపీలో తయారీరంగం వాటా16 శాతంలోనే ఆగిపోయింది. ఉద్యోగాల విషయంలో పరిస్థితి మరింత దారుణంగా మారింది. 201112లో 12 శాతంగా ఉన్న ఉద్యోగాలు ఇప్పుడు 10 శాతం కంటే తక్కువయ్యాయి. 2016–21మధ్యలో ఉద్యోగాలుసగానికి తగ్గినట్టుగణాంకాలు చెబుతున్నాయి. మూతబడ్డ కంపెనీల భారం గడిచిన 11 ఏళ్లలో సుమారు 7 లక్షల కంపెనీలు మూతపడ్డాయి.దీని కారణంగా లక్షలాది కార్మికులు ఉద్యోగాలు కోల్పోయారు. ఇప్పటికే 22 కోట్ల మందికి పైగా నిరుద్యోగులు ఉన్న దేశంలో ఈ పరిణామం ఆర్థిక పరిస్థితిని మరింత క్లిష్టం చేసింది.దేశ ఆర్థిక బలానికి ఎగుమతులు ముఖ్యమైనవి.కానీమోదీ పాలనలో అవి నేలచూశాయి.స్వాతంత్ర్యం వచ్చినప్పుడు ఎగుమతుల్లో 2.2 శాతం వాటా ఉండగా, ఇప్పుడు అది 1.6 శాతానికి పడిపోయింది. రూపాయి విలువ కూడా చారిత్రాత్మక కనిష్ఠానికి చేరింది.విశ్లేషకుల ప్రకారం,స్వదేశీ కంపెనీలకు ప్రోత్సాహకాలు లేకపోవడమే దీనికి ప్రధాన కారణం.స్వదేశీ నినాదం ఎందుకు ఆలస్యంగా?మోదీ ఇటీవల స్వదేశీ నినాదం ఎత్తుకున్నా, 11 ఏళ్లుగా మేకిన్ ఇండియాను గాలికొట్టేశారని విమర్శలు వస్తున్నాయి. ఉద్యోగ కల్పన, ఉత్పత్తి పెంపు, కంపెనీలకు చేయూత వంటి అంశాలలో ప్రభుత్వం విఫలమైందని నిపుణులు అంటున్నారు.బంగ్లాదేశ్, వియత్నాం వంటి చిన్న దేశాలు వస్త్ర ఎగుమతుల్లో ఏటా 6 శాతం వృద్ధి సాధిస్తున్నాయి. కానీ భారత్ వద్ద వృద్ధిరేటు 1 శాతం కూడా దాటడం లేదు. పాదరక్షల రంగంలో కూడా ప్రపంచ స్థాయిలో 5 శాతం వృద్ధి ఉంటే, మన దగ్గర అది 1 శాతానికి తగ్గిపోయింది. >>2

## బాధితులకు బాసటగా ఇందిరమ్మ ఇళ్ల కాల్ సెంటర్




**హైదరాబాద్,సెప్టెంబర్26:**నిరుపేదల జీవితాల్లో వెలుగులు నింపే ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం విషయంలో ఎటువంటి అవినీతి,అక్రమాలకు చోటు లేకుండా రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న గట్టిచర్యలు ప్రజలను చైతన్య పరుస్తున్నాయి.అందుకే ఏచిన్న సమస్య వచ్చినా లబ్దిదారులు ఏమాత్రం సంకోచించ కుండా ఇందిరమ్మ ఇండ్ల కాల్ సెంటర్ను ఆశ్రయిస్తున్నారు.ఈకాల్ సెంటర్ బాధితులకు బాసటగా నిలుస్తోంది.ఫిర్యాదులపై వెంటనే చర్యలుకాల్ సెంటర్ నెంబర్ 1800 599 5991కుఫిర్యాదు వచ్చిన గంటల్లోనే సదరు ఫిర్యాదులు, సమస్యలపై అధికారులే నేరుగా రంగంలోకి దిగి తక్షణచర్యలు తీసుకుంటున్నారు. కాల్‌సెంటర్‌కు వచ్చేఫిర్యాదులను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రతిరోజు తన కార్యాలయానికి తెప్పించుకొని పరిశీలిస్తున్నారు.ఇందిరమ్మ ఇళ్ల బిల్లుల మంజూరులో లంచాలు అడుగు తున్న అధికారుల పై కఠినంగావ్యవహరిస్తున్నారు.ఫిర్యాదు వచ్చిన 24 గంటల్లోనే బాధితులకు న్యాయం చేసి సంబంధిత అధికారులపై చర్యలు చేపడుతున్నారు.డబ్బుల కోసం పేదలను వేధిస్తే ఫిర్యాదు చేసిన 24 గంటల్లో విచారణ జరిపి క్రిమినల్ కేసుల నమోదు చేస్తామని అధికారులు, ఇందిరమ్మ కమిటీలనుహెచ్చరించారు.మంత్రిగారు ఇచ్చిన హామీని నిలబెట్టు కుంటూ కాల్సెంటర్ లో నమోదయ్యే ఫిర్యాదులపై విచారణజరుగుతోంది. ఇప్పటికే పలువురు ఇందిరమ్మ కమిటీ సభ్యులు, గ్రామ కార్యదర్శులపై వేటు పడింది.లబ్ధిదారుల నమ్మకానికి నిదర్శనం తాజాగా 20 >>2



## ఇవాళ్టి బంగారం, వెండి ధరలు

**న్యూఢిల్లీ,సెప్టెంబర్26:**భారతదేశంలో బంగారం ధరలు నవరాత్రి ఐదవ రోజు అయిన ఈ రోజు (26సెప్టెంబర్) వరుసగా రెండో రోజు బంగారం ధర తగ్గింది.గురువారంతో పోలిస్తే బంగారం ధర 800 తగ్గింది.ఢిల్లీ,లక్నో,జైపూర్,నోయిడా, గాజియాబాద్ వంటి ఉత్తర భారత నగరాల్లో 10 గ్రాముల 24 క్యారెట్ బంగారం ధర సుమారు1,14,500 వద్ద ట్రేడింగ్ అవుతోంది. వెండి ధరకి లోకు1,39,900వద్దఉంది.నిపుణులు చెబుతున్నదాని ప్రకారం,వెండి ధరలు పెరుగుతూనే ఉండవచ్చు కానీ బంగారం ధరల్లో సమీప భవిష్యత్తులో ఎత్తుపల్లాలు కనిపించవచ్చు.వెండిధర రికార్డ్ స్థాయికి చేరింది (ఢిల్లీ):ఢిల్లీ సర్రా బజార్‌లో గురువారం వెండి ధర1,000 పెరిగికిలోకు 1.40లక్షల రికార్డ్ స్థాయికిచేరింది. బుధవారం కిలోవెండి ధర1,39,000గా ఉండగా,గురువారం ఇది రికార్డు బ్రేక్ చేసింది.అయితే బంగారం మాత్రం 630 రూపాయలు తగ్గి 10 గ్రాములకు 1,17,370 (పన్నులు కలిపి) వద్ద ముగిసింది.

## 30న అంబేద్కర్ ఓపెన్ వర్సిటీ 26వ స్నాతకోత్సవం




**హైదరాబాద్,సెప్టెంబర్26:** డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ 26వ స్నాతకోత్సవాన్ని ఈ నెల 30న నిర్వహించనున్నారు.స్నాతకోత్సవానికి ముఖ్య అతిథిగా ఇగ్నో ఉపకులపతి ప్రొఫెసర్ ఉమా కాంజీలాల్ హాజరుకానున్నట్లు వర్సిటీ ఉపకులపతి ప్రొఫెసర్ ఘంటా చక్రపాణి తెలిపారు.గౌరవ డాక్టరేట్లు–బంగారు పతకాలు స్నాతకోత్సవ వివరాలను ఆయన గురువారం యూనివర్సిటీ క్యాంపస్‌లో మీడియా సమావేశంలో వివరించారు.ప్రజాకవి, గాయకుడు, ఎమ్మెల్సీ గోరేటి వెంకన్న, ప్రముఖ విద్యావేత్త >>2

# భారత ఫార్మారంగంపై ట్రంప్ భారీ దెబ్బ



**వాషింగ్టన్,సెప్టెంబర్26:** అమెరికా అధ్యక్షుడు రోజుకో కొత్తరూల్స్ తీసుకొస్తూ ప్రజలకు కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నారు.గతవారం హెచ్1బీ వీసాకు లక్ష డాలర్లు (రూ.88లక్షలు) చెల్లించాలని హుకుం జారీ చేశారు.ఏవిధంగానైనా విదేశీయుల రాకను అరికట్టేందుకు తీవ్రంగా చర్యలు తీసుకుంటున్నారు.రష్యా నుంచి భారత్ ముడిచమురు కొనుగోలు చేస్తున్నది భారత్ పై సుంకాలు పెంచారు.పాకిస్తాన్కు దగ్గరయ్యేందుకు ట్రంప్‌యత్నిస్తున్నారు.ఇందులో భాగంగా డోనాల్డ్ ట్రంప్,పాకిస్తాన్ అధ్యక్షుడు షెహనాజ్ షరీఫ్‌తో వైట్ హౌస్లో విందులో భేటీ అయ్యారు.తాజాగా ట్రంప్‌మరో పిడుగులాంటి వార్తచెప్పారు. అక్టోబర్ 1 నుంచి అమెరికాలోకి దిగుమతి అయ్యే అన్ని బ్రాండ్ లేదా పేటెంట్ ఉన్న ఔషధాల పై 100 శాతం టారిఫ్ విధించనున్నట్లు ప్రకటించారు. ట్రంప్ నిర్ణయం భారతీయ కంపెనీలపై తీవ్రమైన ప్రభావం చూపనుంది.అయితే అమెరికాలో తయారీ యూనిట్ల నిర్మాణం చేపట్టిన కంపెనీలకు మాత్రం ఈ టారిఫ్ నుంచి మినహాయింపు ఉంటుందని స్పష్టం చేశారు.ఈ విషయాన్ని ట్రంప్ తన సోషల్ మీడియాలో ట్రూత్ సోషల్‌ఖి వేదికగా పేర్కొన్నారు.వ్యాపారులు తొలుత విధించిన సుంకాలను అలవాటు పడుతున్న క్రమంలోనే ట్రంప్ కొత్త సుంకాలతో అలజడి సృష్టిస్తున్నారు.అమెరికాలో తయారీ ప్లాంట్ ను నిర్మించని కంపెనీకి సంబంధించిన బ్రాండెడ్, పేటెంట్ పొందిన ఫార్మాస్యూటికల్ ఉత్పత్తులపై అక్టోబరు 1నుంచి 100శాతం టారిఫ్న విధాస్తాం. నిర్మాణంలో ఉన్న కంపెనీ ఉత్పత్తులపై టారిఫ్ ఉండదుఅని ట్రంప్ ప్రకటించారు.భారత ఫార్మారంగంపై ప్రభావం భారతీయ ఔషధ >>2

# భారత్ కు విత్తన అక్షయపాత్రగా తెలంగాణ ఎదగాలి



**హైదరాబాద్,సెప్టెంబర్26:** భారత్‌కు విత్తన అక్షయపాత్రగా తెలంగాణ ఎదగడానికి విత్తనకంపెనీలు పరిశోధనలను బలోపేతం చేయడంతో పాటు, వ్యవసాయోత్పత్తుల ఎగుమతులను విస్తరించేలా నాణ్యతాప్రమాణాలు పాటించాలని నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రిఉత్తమ్ కుమార్‌రెడ్డి పిలుపునిచ్చారు.జూబ్లీహిల్స్ లో సీడ్స్ మెన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సిల్వర్ జూబ్లీ సందర్భంగా నిర్వహించిన హైదరాబాద్ విత్తన సదస్సు 2025లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ,సీడ్ కంపెనీలు దేశ నిర్మాతలు" అని వారికి రాష్ట్ర ప్రభుత్వ పూర్తి సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు.విత్తనాల ప్రాధాన్యం వ్యవసాయంలో నాణ్యమైన ఉత్పాదకాలలో విత్తనం అత్యంత ముఖ్యమైనదని, అదే దిగుబడిని నిర్ణయిస్తుందని ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. మిగితా ఉత్పాదకాలు,భూమి,ఎరువులు,నీటిపారుదల దిగుబడి పరోక్షంగా సామర్థ్యాన్నిపెంచుతాయని,విత్తనం సరిగానాణ్యతగా ఉంటేరైతు ఆదాయం పెరగడానికి ఉపయోగపడుతుందని వివరించారు. వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును ప్రశంసిస్తూ.. రోజూ వ్యవసాయం చేసే రాజకీయ నాయకుడిగా ఆయన ప్రత్యేకమైన వ్యక్తి అని అభివర్ణించారు. రైతుల కష్టాలను ఆయన బాగా అర్థం చేసుకుంటారని అన్నారు.ఆయన నాయకత్వంలో డిసెంబర్ 2023 నుండి ప్రతి ఖరీఫ్,రబీ సీజన్లో తెలంగాణ రికార్డుస్థాయి ఉత్పత్తి సాధించిందని తెలిపారు.విత్తన పరిశ్రమలో తెలంగాణ స్థానం తెలంగాణ దేశంలో నంబర్‌వన్ వరిఉత్పత్తి రాష్ట్రంగా ఎదిగిందని ఆయన అన్నారు.సీడ్ కంపెనీలు పరిశోధన, అభివృద్ధిపై మరింత దృష్టి సారించాలని,ముఖ్యంగా అధిక దిగుబడి ఇచ్చే కొత్తవరి రకాలను అభివృద్ధి చేయాలని పిలుపునిచ్చారు.అన్నివంటలలోనూ ఆవిష్కరణలు జరగాలని,అదే రైతుల ఆదాయాన్ని పెంచే మార్గమని వివరించారు.తెలంగాణ సీడ్ పరిశ్రమ అంతర్జాతీయ స్థాయిలో విస్తరిస్తోందని తెలిపారు. ఫిలిప్పీన్స్‌కు ఇప్పటికే విత్తనాలు, బియ్యం ఎగుమతి చేస్తున్నామని,ఇండోనేషియా,దక్షిణాఫ్రికా,బుర్కినా ఫాసో,ఇతర ఆఫ్రికన్ దేశాలకు కూడా ఎగుమతుల ప్రయత్నాలుజరుగుతున్నాయని వివరించారు.సీడ్స్ మెన్ అసోసియేషన్ పాత్ సాఫ్ట్వేర్ పరిశ్రమ తెలంగాణ పేరు ప్రపంచానికి చేర్చినట్లే, సీడ్ పరిశ్రమ కూడా సరిహద్దులు దాటి రాష్ట్రానికి మంచి పేరు తెచ్చిపెట్టగలదని చెప్పారు. సీడ్ తయారీ కంపెనీలు ఎదుర్కొంటున్న సమస్యలన్నింటినీ కాంగ్రెస్ ప్రభుత్వం పరిష్కరిస్తుందని భరోసా ఇచ్చారు.1995లో హైదరాబాద్‌లో స్థాపించబడిన సీడ్స్ మెన్ అసోసియేషన్ ప్రస్తుతం 505 మంది సభ్యులతో కొనసాగుతోంది.వీటిలో సీడ్ కంపెనీలు, >>2

## తెలంగాణకు రెండ్రోజుల వర్ష సూచన

>> అవసరమైతే పునరావాస కేంద్రాలను వినియోగించుకోవాలని ఆదేశించారు. జీహెచ్ఎంసీ, జలమండలి, పోలీసు శాఖలు సమన్వయంతో పనిచేసి సమస్యలు ఎదురుకాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వర్షాల సమయంలో అవసరం లేని ప్రయాణాలు చేయవద్దని అధికారులు విజ్ఞప్తి చేశారు. విద్యుత్ సరఫరా నిలిచే పరిస్థితుల్లో అత్యవసర సహాయ నంబర్లను వినియోగించాలని సూచించారు.

## మేకిన్ ఇండియా లక్ష్యాలు ఏవీ?

>> విదేశీ కంపెనీలకు గుడ్‌బై 2014 నుండి 2022 వరకు 3,552 విదేశీ కంపెనీలు భారత్‌కు వీడ్కోలుచెప్పాయి. పీఎస్‌యూలలో పెట్టుబడులు ఉపసంహరించు కోవడం, ప్రభుత్వరంగ బ్యాంకులవిలీనాలు, జీఎస్టీ భారాలు వంటి నిర్ణయాలు కూడా పరిశ్రమలకు దెబ్బ కొట్టాయి. మేకిన్ ఇండియా పేరుకే గ్లామర్ తెచ్చుకున్నా, క్షేత్రస్థాయిలో పూర్తిగా విఫలమైందని విశ్లేషకులుతేల్చారు. ఉద్యోగాలు తగ్గడం, ఎగుమతులు పడిపోవడం, కంపెనీలు మూతపడటం ఇవన్నీ ఆర్థిక వ్యవస్థను కుదేలు చేస్తున్నాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

## బాధితులకు బాసటగా ఇందిరమ్మ ఇళ్ల కాల్ సెంటర్

>> కొంతమంది ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల ఫిర్యాదులను గమనిస్తే. వారికి కాల్ సెంటర్పై ఎంత నమ్మకం ఏర్పడిందో అర్థమవుతుంది. అంతేగాక ఓ లబ్దిదారు ఏకంగా పోలీసు స్టేషన్లోనే ఇందిరమ్మ కమిటీ సభ్యునిపై ఫిర్యాదు చేయడం కూడా వారిలో పెరిగిన ఆత్మస్థైర్యానికి నిదర్శనంగా నిలిచింది. ఉదాహరణలు సంగారెడ్డి జిల్లా నిజాంపేట, ఏదుల తండాకు చెందిన ఇందిరమ్మ ఇల్లు లబ్దిదారు అంగోత్ తులసీభాయి నేరుగా హౌసింగ్ కార్పొరేషన్లోని కాల్ సెంటర్ కు ఫోన్ చేసి తన ఇల్లు నిర్మాణం పునాదుల వరకు పూర్తయిందని అయితే అంతవరకు ఫోటో తీసి పంపడానికి గాను పంచాయితీ కార్యదర్శి పి. మహబూబ్ అలీ 10 వేల రూపాయిలు డిమాండ్ చేస్తున్నారని ఫిర్యాదు చేశారు. విచారణలో ఫోన్ పే ద్వారా అతనికి డబ్బులు చెల్లించినట్లు అధికారుల విచారణలో తేలింది. రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్ మండలం మాజిద్పూర్ కు చెందిన కల్లె సత్యాలు అనే ఇందిరమ్మ ఇల్లు లబ్దిదారు నేరుగా కాల్ సెంటర్కు ఫోన్ చేసి తమ పంచాయితీ కార్యదర్శి రాఘవేంద్ర పలు రకాలుగా సమస్యలు సృష్టించి వేధిస్తు న్నారని, 20 వేల రూపాయిలు లంచంగా ఇవ్వమని డిమాండ్ చేస్తున్నారని ఫిర్యాదు చేశారు. ఇంతవరకు ఇల్లు బేస్మెంట్ వరకు పూర్తయిందని, ఇప్పుడు గ్రామ పైప్లైన్కు అడ్డంగా ఉందని చెప్పి ఇంటి ఫోటో కూడా తీయకుండా వేధిస్తున్నారని ఆమె కాల్సెంటర్కు తెలిపారు. దీనిపై అధికారులు లోతైన విచారణ జరుగుతున్నారు. నాగర్ కర్నూలు జిల్లా తాండూరు మండలం సిర్సవాడ గ్రామానికి చెందిన ఏదుల భీమమ్మ అనే ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారు చేపట్టిన ఇంటి నిర్మాణానికి అడ్డుపడుతూ, ఆమెను బెదిరించి డబ్బు వసూలు చేసినట్లు అందిన ఫిర్యాదుపై స్థానిక పోలీసుల కేసు నమోదు చేశారు. ఆమె ఫిర్యాదులోని వివ రాల ప్రకారం భీమమ్మకు ఇందిరమ్మ ఇల్లు మం జూరుకాగా ఆమె బావ ఏదుల నారాయణ తన భార్య పిల్లలతో కలిసి ఇంటి నిర్మాణాన్ని అడ్డు పడ్డారు. నారాయణకు అండగా నిలిచిన ఇందిరమ్మ కమిటీ సభ్యుడు చిక్కోండ్ర మల్లేష్ జోక్యం చేసుకొని రూ. 25వేలను డిమాండ్ చేశాడు. భీమమ్మ రూ.10 వేలను మల్లేష్కు ఇచ్చారు. అయినప్పటికీ ఏదుల నారాయణకు మల్లేష్ మద్దతుగా నిలిచి తనను మోసం చేశారని, వీరం దరిపై తగు చర్యలు తీసుకోవాలని భీమమ్మ తాండూరు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

## భారత్ కు విత్తన అక్షయపాత్రగా తెలంగాణ ఎదగాలి

>> అసోసియేట్ సభ్యులు, గౌరవ సభ్యులు ఉన్నారు. ఈ సంఘం బ్రీడర్ సీడ్ సరఫరా, నియంత్రణ నిబంధనల అనుసరణ, శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం, వ్యవసాయ విశ్వవిద్యాలయాలు, విత్తన ధృవీకరణ సంస్థ, నేషనల్ సీడ్ అసోసియేషన్ ఆఫ్ ఇండియాతో సమన్వయం కల్పించడం వంటి కార్యక్రమాలు చేపడుతోంది. విత్తన సదస్సు 2025సీడ్స్ మెన్ అసోసియేషన్ 30వ వార్షికోత్సవ వేడుకలలో భాగంగా ఈ హైదరాబాద్ విత్తన సదస్సు 2025 నిర్వహించబడింది. సీడ్ కంపెనీలు, పరిశోధనా సంస్థలు, రైతు ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. అసోసియేషన్ అధ్యక్షుడు జి.ఎన్.వి. రామకృష్ణతో పాటు ఇతర నాయకులు కూడా హాజరయ్యారు. సంఘం పట్ల ప్రభుత్వ నిబద్ధతను పునరుద్ఘాటిస్తూ, ఉత్తమ్ కుమార్ రెడ్డి కంపెనీలు గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతంలో తమ పాత్రను కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు. మంత్రి అయినప్పటికీ నేను, తెలంగాణ పౌరుడిగా మిమ్మల్ని దేశ నిర్మాతలుగా చూస్తున్నాను. మీ కృషితో రైతులు అభివృద్ధి చెందుతారు. రాష్ట్రం పేరు మరింత ప్రకాశిస్తుంది" అని అన్నారు. వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎమ్మెల్యే కె. సత్యనారాయణ తదితరులు కూడా పాల్గొన్నారు

## భారత ఫార్మారంగంపై ట్రంప్ భారీ దెబ్బ

>> పరిశ్రమకు అమెరికా ప్రధాన మార్కెట్. భారత ఔషధ ఎగుమతుల్లో 40శాతం అమెరికా వెళ్తున్నాయి. ఈ క్రమంలో అమెరికా విధించనున్న ఈ 100శాతం టారిఫ్, భారతదేశ ఫార్మాస్యూటికల్ (ఔషధ) పరిశ్రమపై తీవ్రప్రభావం చూపవచ్చని అంచనా. ఫార్మాస్యూటికల్ రంగంపై టారిఫ్లు విధిస్తే భారతీయ ఫార్మా కంపెనీల ఆదాయాలపై గణనీయమైన ప్రభావం పడవచ్చని ఈ ఏడాది ఆగస్టులో ఎస్బీఐ రీసెర్చ్ విడుదల చేసిన నివేదిక పేర్కొంది. ట్రంప్ భారతీయ ఫార్మా ఎగుమతులపై 50 శాతం టారిఫ్ విధించినట్లయితే, 2026 ఆర్థిక సంవత్సరంలో ఫార్మా కంపెనీల ఆదాయాలు 5 నుంచి 10శాతం వరకు తగ్గే అవకాశం ఉందని ఆ నివేదిక అంచనా వేసింది.

## 30న అంబేద్కర్ ఓపెన్ వర్సిటీ 26వ స్నాతకోత్సవం

>> ప్రేమావత్లకు గౌరవ డాక్టరేట్లు ఇవ్వనున్నట్టు ప్రొఫెసర్ ఘంటా చక్రపాణి తెలిపారు. డిగ్రీలో 35, పీజీలో 51బంగారు పతకాలు, ఇద్దరు ఖైదీలకు బంగారు పతకాలను ఇవ్వనున్నట్టు చెప్పారు. గవర్నర్, విశ్వవిద్యాలయ ఛాన్సలర్ జిష్ణుదేవ్ వర్మ స్నాతకోత్సవంలో పాల్గొంటారని తెలిపారు. విద్యార్థులకు ఎం.ఫిల్, పిహెచ్.డి పట్టాలు, ఆయా విభాగాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన వారికి బంగారు పతకాలు, బుక్ ప్రైజులు అందించనున్నట్లు వివరించారు. పట్టాలు అందుకోనున్న అభ్యర్థులు 26వ స్నాతకోత్సవంలో 60,288 మంది అభ్యర్థులు తమ డిగ్రీలు, డిప్లొమా సర్టిఫికెట్లు పొందనున్నారు. ఇందులో అండర్‌గ్రాడ్యుయేట్‌లో 35,346 మంది, పోస్ట్‌గ్రాడ్యుయేట్‌లో 24,942 మంది సర్టిఫికెట్లు అందుకోనున్నారు. అదేవిధంగా, వివిధ జైళ్లలో విద్యాభ్యసించిన 203 మంది ఖైదీ అభ్యర్థులు కూడా డిగ్రీలు, పట్టాలు పొందనున్నారు.

## మారుతి ఎస్‌ప్రెస్సో భారత్‌లో అత్యంత చౌకైన కార్! ఎక్స్‌షోరూమ్ ధర




**న్యూఢిల్లీ, సెప్టెంబర్26:** మారుతి ఎస్‌ప్రెస్సో: భారత్‌లో ఇప్పుడు అత్యంత చౌకైన కార్! ధర ఎంతంటే..? భారత మార్కెట్‌లో అత్యంత చౌకైన కార్ల జాబితాలో మారుతి ఎస్‌ప్రెస్సో ముందున్నది. జీఎస్టీ విధానంలో వచ్చిన మార్పుల కారణంగా ఈ ఎంట్రీలెవల్ హ్యాచ్‌బ్యాక్ ధరలో భారీ తగ్గింపు వచ్చింది. బేస్ మోడల్ ఇప్పుడు సుమారు రూ.3.50 లక్షలకు ఎక్స్‌షోరూమ్ లో లభిస్తోంది. ధర తగ్గడానికి కారణాలు:జీఎస్టీ మార్పులు వలన వచ్చిన లాభాన్ని వినియోగదారులకు నేరుగా బదిలీ చేయడం. భద్రతా ఫీచర్లలో పెద్ద అప్‌గ్రేడ్ చేయకపోవడం, ఇది ఉత్పత్తి ఖర్చును తగ్గించి ధరను తగ్గించడంలో సహాయపడింది. కొన్ని వేరియంట్లలో రూ.1.20-1.30 లక్షల వరకు తగ్గింపు గమనించవచ్చు. పోటీ పరిస్థితి:మారుతి ఈ నిర్ణయంతో ఎంట్రీలెవల్ కార్ల విభాగంలో ఘాటైన పోటీ సృష్టించింది. ప్రధాన పోటీదారులు రెనో క్విడ్, టాటా టియాగో ధరలు కూడా తగ్గాయి, కానీ ఎస్ ప్రెస్సో ఇంకా చాలా చౌకగా ఉంది. రెనో క్విడ్ ప్రారంభ ధర సుమారు రూ.4.30 లక్షలు, టియాగో ప్రారంభ ధర రూ.4.57 లక్షలు. కొనుగోలుదారులు గమనించాల్సినవి:ధర ఆకర్షణీయంగా ఉన్నప్పటికీ, కేవలం ధర మాత్రమే కాకుండా భద్రతా ఫీచర్లు, సౌకర్యాలు, బీమా, రాష్ట్ర పన్నులు, మొత్తం ఆన్‌రోడ్ ఖర్చు కూడా పరిగణనలోకి తీసుకోవాలి. ఈ తగ్గింపు ద్వారా బడ్జెట్ కార్ల కోసం చూస్తున్న వినియోగదారులను షోరూంలకు రప్పించడంలో మారుతి విజయవంతమవుతోంది అని మార్కెట్ విశ్లేషకులు అంటున్నారు. జీఎస్టీ సంస్కరణల తర్వాత వస్తువుల ధరలు తగ్గిన నేపథ్యంలో, ఆ రాయితీలు వినియోగదారులకు నిజంగా చేరుతున్నాయా లేదా అనేది పరిశీలించడానికి కేంద్ర ప్రభుత్వం కొత్త చర్యలు చేపట్టింది. ఇకపోతే, ఈకామర్స్ సంస్థలు కూడా తగ్గిన ధరలతో వస్తువులను విక్రయిస్తున్నాయా లేదా అనే అంశాన్ని ప్రభుత్వం పర్యవేక్షి స్తోంది.

## ఢిల్లీ కూడా దాటని నీవు అమెరికా వెళ్తావా ?

**న్యూఢిల్లీ, సెప్టెంబర్26:** న్యూఢిల్లీ: విదేశాలకు వెళ్లాలని కలలు కనే భారతీయ యువతకు అమెరికా వీసా ఇంటర్వ్యూలో ఎదురైన ఓ వింత అనుభవం ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. అమెరికా టూరిస్ట్ వీసా కోసం వెళ్లిన ఓ వ్యక్తికి వీసా అధికారి "ముందు మీ దేశంలోని పర్యాటక ప్రాంతాలు చూడండి, ఆ తర్వాత మా దేశానికి రావడం గురించి ఆలోచించండి" అని సలహా ఇచ్చినట్లుగా ప్రచారం జరుగుతోంది. వీసా అధికారి సలహా వెనుక కారణంట్రావెల్ వ్లాగర్ జై ఇన్‌స్టాగ్రామ్‌లో పంచుకున్న ఒక వీడియో ద్వారా ఈ సంఘటన వెలుగులోకి వచ్చింది. ఆ వీడియోలో, తన స్నేహితుడు ఢిల్లీలో పుట్టి పెరిగాడని, కానీ దేశంలో మరే ఇతర పర్యాటక ప్రదేశాన్ని సందర్శించలేదని దరఖాస్తులో పేర్కొన్నాడు. దీనికి స్పందించిన వీసా అధికారి, దరఖాస్తుదారుడికి వీసాను తిరస్కరించినట్లు ఆ వ్యక్తి వీడియోలో పేర్కొన్నాడు. ఇటీవలి కాలంలో యూఎస్ వీసా తిరస్కరణకు సంబంధించిన అనేక కథనాలు వైరల్ అవుతున్నాయి. నెటిజన్ల భిన్నాభిప్రాయాలు ఈ వీడియో ఇన్‌స్టాగ్రామ్‌లో వైరల్ కావడంతో నెటిజన్ల నుంచి మిశ్రమ స్పందనలు వస్తున్నాయి. చాలా మంది వీసా అధికారి సలహాను సమర్థించారు. అధికారి అద్భుతమైన




సమాధానం ఇచ్చారు, "భారత్‌లో ఉత్తరాఖండ్, హిమాచల్, కేరళ వంటి ఎన్నో అందమైన ప్రదేశాలున్నాయి, ముందు వాటిని చూడాలి" అని కొందరు కామెంట్ చేశారు. అయితే, "ఒకరి ప్రయాణ ఇష్టాలను నిర్దేశించడం సరికాదు" అని మరికొందరు ఈ అభిప్రాయాన్ని వ్యతిరేకించారు.

## నెతన్యాహూను వెంటాడుతున్న అరెస్టు భయం



**ఇశ్రాయెల్, సెప్టెంబర్26:** హమాస్ పై ఏడాదిన్నరగా సాగిస్తున్న ఇశ్రాయెల్ యుద్ధంతో గాజా పట్టణమంతా బూడిదిబ్బగా మారింది. నిత్యం ప్రజలు ఇతర ప్రాంతాలకు వలసవెళ్లిపోతున్నారు. గాజాలోని ప్రజల పరిస్థితి కడుదయనీయంగా మారేందుకు ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహూ చేస్తున్న యుద్ధమే కారణమని ప్రపంచం గగ్గోలు పెడుతున్నా ఆయన ఏమాత్రం చలించడం లేదు. హమాస్ ను అంతం ఆయిన తర్వాతే యుద్ధాన్ని విరమిస్తానని ఆయన అన్నారు. దీంతో నెతన్యాహూ యుద్ధనేరాల ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. ఇటీవల నెతన్యాహూ అమెరికాకు వెళ్లేందుకు ఎంచుకున్న మార్గంపై పెద్ద చర్చ జరుగుతోంది. తన పేరిట అరెస్టు వారెంట్ జారీ కావడంతో ఆయన అమెరికా వెళ్లేందుకు కొత్తమార్గం ఎంచుకున్నట్టు అంతర్జాతీయ మీడియా చెబుతోంది. ఇటీవల ఐక్యరాజ్యసమితి సమావేశాల్లో పాల్గొనేందుకు ఇజ్రాయెల్ ప్రధాని తన అధికారిక వింగ్స్ ఆఫ్ జయాన్ విమానంలో వెళ్లారు. అయితే ఈ ప్రయాణం ఐరోపా దేశాల గగనతలం మీదుగా కాకుండా మధ్యధర సముద్రం మీదుగా ప్రయాణించారు. కొత్త మార్గం ఎంపికకు కారణం? సాధారణంగా ఇజ్రాయెలీ విమానాలు ఐరోపా దేశాల మీదుగా వెళతాయి. అమెరికాకు వెళ్లేందుకు ఇది సులవైన మార్గం. కానీ ఇజ్రాయెల్ ప్రధాని విమానం ఇందుకు భిన్నమైన మార్గంలో ప్రయాణించడం ఆసక్తి రూపుతోంది. కొత్త మార్గం కారణంగా ఇజ్రాయెల్ ప్రధాని అదనంగా 373 మైళ్లు ప్రయాణించాల్సి వచ్చిందని పరిశీలకులు చెబుతున్నారు. గాజాలో యుద్ధ నేరాల అభియోగాలు ఎదుర్కొంటున్న బెంజమెన్ నెతన్యాహూపై ఇంటర్నేషనల్ క్రిమినల్ కోర్టు (ఐసీసీ) గతేడాది నవంబరులో అరెస్టు వారెంట్ జారీ చేసింది. ఈ నేపథ్యంలో అనవసర చిక్కులు వద్దన్న ఉద్దేశంతోనే ఇజ్రాయెల్ ప్రధాని ఐరోపా దేశాల గగనతలమీదుగా ప్రయాణించలేదని విశ్లేషకులు చెబుతున్నారు. ఐసీసీలో సభ్యత్వం ఉన్న పలు ఐరోపా దేశాలు ఇప్పటికే బెంజమిన్ నెతన్యాహూపై గుర్రుగా ఉన్నాయి. తమ దేశంలో కాలుఎపెడితే ఆయనను అదుపులోకి తీసుకుంటామని పలు దేశాలు ఇప్పటికే బహిరంగంగా ప్రకటించాయి.

## సికింద్రాబాద్ నుంచి మరో రెండు కొత్త వందే భారత్ రైళ్లు

**హైదరాబాద్, సెప్టెంబర్26:** హైదరాబాద్, పూణే మధ్య సికింద్రాబాద్-నాందేడ్ మార్గంలో రెండుకొత్త వందే భారత్‌రైళ్లు నడపాలని రైల్వేశాఖనిర్ణయించింది. ఈ నిర్ణయంతో తెలంగాణ, మహారాష్ట్ర మధ్య రైలు కనెక్టివిటీ మరింత బలోపేతం కానుంది. రైల్వే అధికారులు ప్రకారం, ఈ కొత్త సేవలతో ప్రయాణ సమయం రెండు నుంచి మూడు గంటలు తగ్గనుంది. భారత ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన వందే భారత్ రైళ్లు మొదట్లో టికెట్ రేట్లపై విమర్శలుఎదుర్కొన్నాయి. అయినప్పటికీ, వేగవంతమైన ప్రయాణం కారణంగా ప్రయాణికులు విస్తృతంగా ఆదరిస్తున్నారు. మిగతా ట్రైన్లతో పోలిస్తే గమ్యస్థానాలకు త్వరగా చేరడం వీటి ప్రధాన ఆకర్షణగా మారింది. సికింద్రాబాద్ నుంచి మరో రెండు కొత్త వందే భారత్ రైళ్లు హైదరాబాద్-మహారాష్ట్ర కనెక్టివిటీ మరింత బలంగా నాగ్‌పూర్‌కు ఇప్పటికే వందే భారత్ సర్వీస్ నడుస్తోంది. ఇప్పుడు పూణే కనెక్షన్ చేరడంతో హైదరాబాద్ నుండి మహారాష్ట్రకు ఇది మూడవ వందే భారత్ సర్వీస్ అవుతుంది. ప్రస్తుతం హైదరాబాద్‌లో నాలుగు వందే భారత్ రైళ్లు సేవలందిస్తున్నాయి. ఈ రెండు కొత్త రైళ్ల చేరికతో ప్రయాణికుల రాకపోకలు మరింత సులభతరం అవుతాయి. ప్రణాళికలో భాగంగా సికింద్రాబాద్-పూణే శతాబ్ది ఎక్స్‌ప్రెస్ స్థానంలో వందే భారత్ ఎక్స్‌ప్రెస్ నడపాలని పరిశీలిస్తున్నారు. ప్రస్తుతం శతాబ్ది ఎనిమిదిన్నర గంటల్లో ప్రయాణం పూర్తిచేస్తోంది. వారానికి ఆరు రోజులు నడుస్తూ పరిమిత స్టాప్‌లతో రెండు తిది ఎగ్జిక్యూటివ్ క్లాస్ కోచ్‌లు, తొమ్మిది తిది చైర్‌కార్లు, రెండు నివీబి కార్లతో




సేవలందిస్తోంది. వందే భారత్ రాకతో ఈ ప్రయాణ సమయం మరింత తగ్గనుంది. సికింద్రాబాద్ నుండి వందేభారత్ విజయాలు సికింద్రాబాద్-విశాఖపట్నం, సికింద్రాబాద్-తిరుపతి, కాచిగూడ-యశ్వంత్‌పూర్ రూట్లలో ఇప్పటికే వందే భారత్ రైళ్లు నడుస్తున్నాయి. ఈ సర్వీసులు ఎల్లప్పుడూ అధిక ఆక్యుపెన్సీతో నడుస్తూ రైల్వే శాఖకు ప్రోత్సాహాన్ని ఇస్తున్నాయి. ఈ విజయమే సికింద్రాబాద్ నుండి మరో రెండు వందే భారత్ సర్వీసులు ప్రతిపాదించడానికి కారణమైంది. దక్షిణ మధ్య రైల్వేలో కొత్త రికార్డు ఈ రెండు కొత్త రైళ్లతో దక్షిణ మధ్య రైల్వే మొత్తం ఏడు వందే భారత్ రైళ్లను నడుపుతుంది. దీంతో ఈ జోన్ దేశంలో అత్యధిక వందే భారత్ సర్వీసులు నడిపే ప్రాంతాల్లో ఒకటిగానిలుస్తుంది. మరోవైపుసికింద్రాబాద్-ముజఫర్‌పూర్ అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ కూడా త్వరలో ప్రారంభం కానుంది. రైల్వే అధికారులు ప్రకారం, ఈ సేవ ఒక నెలలోపు ప్రారంభమవుతుంది. దీంతో తెలంగాణ రైలు కనెక్టివిటీ మరింత విస్తరించనుంది.

## మహిళలకు గార్మెంట్ పరిశ్రమల్లో ఉపాధి



**విజయవాడ, సెప్టెంబర్26:** మహిళా సాధికారితలో భాగంగా టైలరింగ్లో ఉచిత శిక్షణ పొందిన మహిళలకు రాష్ట్రంలోని వివిధ గార్మెంట్ పరిశ్రమల్లో ఉపాధి కల్పనకు కృషి చేస్తున్నామని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్. సవిత తెలిపారు. శాసన సభా సమావేశాల్లో ఆరో రోజు గురువారం ఎమ్మెల్యే బత్తుల బాల: రామకృష్ణ అడిగిన ప్రశ్నకు మంత్రి సవిత పైవిధంగా సమాధానమిచ్చారు. మహిళా పక్షపాతి సీఎం చంద్రబాబు అని, ప్రతి ఇంటి నుంచి మహిళను పారిశ్రామిక వేత్తగా తయారు చేయాలన్నదే సీఎం చంద్రబాబు లక్ష్యమని తెలిపారు. అన్న ఎన్టీఆర్ స్ఫూర్తితో మహిళల సంక్షేమానికి ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. 2019-24 మధ్య అప్పటి ప్రభుత్వం మహిళల సంక్షేమాన్ని గాలికొదిలేసిందన్నారు. మళ్లీ సీఎం చంద్రబాబు అధికారంలోకి రాగానే మహిళా సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నా రన్నారు. దీనిలో భాగంగా, ఏపీ బీసీ కో ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో 202526 సంవత్సరానికి మహిళల జీవనోపాధి నిమిత్తం ఉచిత టైలరింగ్ శిక్షణ అందజేస్తున్నామన్నారు. 90 రోజుల పాటు టైలరింగ్ శిక్షణ అందజేస్తున్నామన్నారు. మహిళలకు కుట్టు శిక్షణ విజయంతంగా శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు కుట్టు మిషన్ ఉచితంగా ఇవ్వడమే కాకుండా సర్టిఫికెట్ కూడా ఇస్తున్నామన్నారు. రాష్ట్రంలో మహిళలకు కుట్టు శిక్షణ విజయంతంగా నిర్వహిస్తున్నామని, శిక్షణ పట్ల మహిళల్లో సంతోషం వ్యక్తమవుతోందన్నారు. శిక్షణకు హాజరయ్యే మహిళలను ఫేషియల్ రికగ్నేషన్ సిస్టమ్ (ఎస్ఆర్ఎస్) హాజరు తీసుకుంటున్నామన్నారు. మహిళల ఉపాధి కల్పనకు ఏపీ స్కిల్ డవలప్మెంట్తో కలిసి పనిచేస్తున్నా మన్నారు. పలు గార్మెంట్ సంస్థల యాజమాన్యాలతో మాట్లాడి, టైలరింగ్లో శిక్షణ పొందిన మహిళలకు ఉపాధి లభించేలా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి సవిత సభకు వెల్లడించారు.

## ఆర్మీ కీలక రహస్యాలను పాక్ కు చేరవేస్తున్న వ్యక్తి అరెస్టు

**న్యూఢిల్లీ, సెప్టెంబర్26:** రాజస్థాన్లోని జైసల్మేర్ జిల్లాలో పాకిస్థాన్ గూఢచర్య సంస్థ ఐఎస్ఐ కోసం పని చేస్తున్న ఒక వ్యక్తిని పోలీసులు గురువారం అరెస్టు చేశారు. హనీఫ్ ఆర్మీ కీలక రహస్యాలను పాక్ కు చేరవేస్తున్న వ్యక్తి అరెస్టు రాజస్థాన్లోని జైసల్మేర్ జిల్లాలో పాకిస్థాన్ గూఢచర్య సంస్థ ఐఎస్ఐ కోసం పని చేస్తున్న ఒక వ్యక్తిని పోలీసులు గురువారం అరెస్టు చేశారు. హనీఫ్ఖాన్ అనే 47 ఏళ్ల వ్యక్తిని పోలీసులు గురువారం అరెస్టు చేసినట్లు ఒక సీనియర్ అధికారు తెలిపారు. జైసల్మేర్ లోని బసన్పీర్ జూని ప్రాంతానికి చెందిన హనీఫ్ ఖాన్ డబ్బు కోసం భారత సైన్యానికి సంబంధించిన కీలకమైన, గోప్యమైన సమాచారాన్ని పాక్ ఏజెన్సీకి చేరవేసినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. నిఘా పెట్టిన ఇంటెలిజెన్స్ బృందం రాజస్థాన్ పోలీసుల సీఐడీ (ఇంటెలిజెన్) బృందం చేపట్టిన నిఘాలో ఈ అరెస్టు జరిగింది. రాష్ట్రంలో గూఢచర్య కార్యకలాపాలపై తమ బృందం నిరంతరం నిఘా ఉంచిందని, 47 ఏళ్ల హనీఫ్ ఖాన్ కదలికలు అనుమానాస్పదంగా ఉన్నాయని ఐజీ సీఐడీ డాక్టర్ విష్ణుకాంత్ తెలిపారు. ఇతనిపై కార్యకలాపాలపై లోతుగా విచారణ జరిపినప్పుడు, ఇతడు సోషల్ మీడియా ద్వారా పాకిస్తాన్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీలో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నట్లు తెలిసింది. హనీఫ్ ఖాన్కు సరిహద్దు ప్రాంతాలకు సులభంగా చేరుకునే అవకాశం ఉందని కూడా పోలీసులు గుర్తించారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో పాక్‌కుటచ్ పోలీసులు హనీఫ్‌ఖాన్నుఅదుపులోకితీసుకుని, విచారించిన సమయంలో పలు కీలక విషయాలు వెల్లడించారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో ఇకూడా పాకిస్తానీ హ్యాండ్లర్ తో ఇతడు టచ్లో ఉన్నాడని, ఆపరేషన్ కు సంబంధించిన భారత సైన్య కదలికల వివరాలను పంచుకున్నాడని సదరు అధికారి తెలిపారు. ఈ ఆరోపణలను సాంకేతిక విశ్లేషణ ద్వారా ధృవీకరించిన తర్వాత హనీఫ్ ఖాన్ ఆర్థిక ప్రయోజనాల కోసం ఐఎస్ఐకి కీలకమైన సైనిక సమాచారాన్ని అందిస్తున్నట్లు స్పష్టంగా తేలింది. పక్కా ఆధారాలతో సీఐడీ ఇంటెలిజెన్స్ అఫీషియల్ సీక్రెట్స్ యాక్ట్ 1923 కింద కేసు నమోదు చేసి, హనీఫ్ ఖాన్ను అరెస్టు చేసింది. పాకిస్తాన్ సరిహద్దుల్లో నివసించే ప్రజలను లక్ష్యంగా చేసుకుని, డబ్బు ఆశ జూపుతూ వారిని గూఢచర్యులుగా మారుస్తోంది ఐఎస్ఐ. మనదేశంలోనే నివసిస్తూ, దేశ రక్షణను దెబ్బతీసేవారిని కఠినంగా శిక్షించాలి. డబ్బు కోసం స్వదేశాన్నే నాశనం చేయాలనుకునే వారు నిజంగా దేశద్రోహులే. ఐఎస్ఐ తన కుయుక్తులతో దేశాన్ని ఇబ్బంది పెట్టాలని నిత్యం ప్రయత్నిస్తున్న ఆ సంస్థ పన్నాగాలను భారతదేశం ఎప్పటికప్పుడు తిప్పికొడుతూనే ఉంది. ఖాన్ అనే 47 ఏళ్ల వ్యక్తిని పోలీసులు గురువారం అరెస్టు చేసినట్లు ఒక సీనియర్ అధికారు తెలిపారు. జైసల్మేర్ లోని బసన్పీర్ జూని ప్రాంతానికి చెందిన హనీఫ్ ఖాన్ డబ్బు కోసం భారత సైన్యానికి సంబంధించిన కీలకమైన, గోప్యమైన సమాచారాన్ని పాక్ ఏజెన్సీకి చేరవేసినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. నిఘా పెట్టిన ఇంటెలిజెన్స్ బృందం రాజస్థాన్ పోలీసుల సీఐడీ (ఇంటెలిజెన్) బృందం చేపట్టిన నిఘాలో ఈ అరెస్టు జరిగింది. రాష్ట్రంలో గూఢచర్య కార్యకలాపాలపై తమ బృందం నిరంతరం నిఘా ఉంచిందని, 47 ఏళ్ల హనీఫ్ ఖాన్ కదలికలు అనుమానాస్పదంగా ఉన్నాయని ఐజీ సీఐడీ డాక్టర్ విష్ణుకాంత్ తెలిపారు. ఇతనిపై కార్యకలాపాలపై లోతుగా విచారణ జరిపినప్పుడు, ఇతడు సోషల్ మీడియా ద్వారా పాకిస్తాన్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీలో నిరంతరం సంప్రదింపులు.

## ఫలక్‌నుమా ఎక్స్‌ప్రెస్‌లో ఉగ్రవాదాల భయం




**హైదరాబాద్, సెప్టెంబర్26:** హౌరా నుండి సికింద్రాబాద్‌కు బయలుదేరిన ఫలక్‌నుమా ఎక్స్‌ప్రెస్‌లో ఉగ్రవాదుల ఉనికికి సంబంధించిన సమాచారం అందడంతో ఆందోళన రేఖను రేఖించారు. అప్రమత్తమైన రైల్వే అధికారులు మరియు స్థానిక పోలీసులు ఘట్‌కేసర్ రైల్వే స్టేషన్‌లో రైలును నిలిపి, విస్తృత స్థాయిలో తనిఖీలు ప్రారంభించారు. ఈ ఆకస్మిక తనిఖీ కారణంగా ప్రయాణికులు తీవ్ర ఆందోళనకు లోనయ్యారు. ప్రయాణికుల కోసం భయాందోళన, పోలీసుల అప్రమత్తత విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం, చర్లపల్లి ఆర్పీఎఫ్, జీఆర్పీ, ఘట్‌కేసర్ పోలీసులు ప్రత్యేక బృందాలుగా రంగంలోకి దిగి, రైలులో ప్రతి బోగీని క్షుణ్ణంగా పరిశీలించారు. అనుమానం ఉన్న వ్యక్తులను ప్రశ్నిస్తూ, వారి వెంట ఉన్న సరుకులను కూడా సవివరంగా తనిఖీ చేశారు. సుమారు గంటపాటు కొనసాగిన ఈ తనిఖీ తర్వాత, రైలులో ఎలాంటి అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువులు కనబడలేదు. తుది తనిఖీ ముగిసిన వెంటనే రైలుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. అనంతరం ఫలక్‌నుమా ఎక్స్‌ప్రెస్ సికింద్రాబాద్ స్టేషన్ వైపు ప్రయాణం కొనసాగించింది.

## ట్రంప్ కొత్త సుంకాల దెబ్బ.. కుదేలైయిన మార్కెట్లు

**న్యూఢిల్లీ, సెప్టెంబర్25:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు భారీ నష్టాల్లోట్రేడవుతున్నాయి. ఈరోజు మార్కెట్లు కుదేలవడానికి ప్రధాన కారణం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన ప్రకటన. ఫార్మా దిగుమతులపై ఏకంగా 100 శాతం మేర దిగుమతి సుంకాలు విధిస్తున్నట్లు ఆయన ప్రకటించారు. ఈ ఊహించనినిర్ణయంతో దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు భారీ నష్టాల్లోకి జారుకున్నాయి. ట్రంప్ సుంకాలకు తోడు అంతర్జాతీయ మార్కెట్ల నుంచి ప్రతికూల సంకేతాలు సూచీలు నష్టపోయేందుకు కారణ మయ్యాయి. డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ మరింత క్షీణించిరూ.88.68 వద్దట్రేడవుతోంది. ఫార్మాతో పాటు ఇతర ఉత్పత్తులపై సుంకాలు డొనాల్డ్ ట్రంప్ బ్రాండెడ్, పేటెంటెడ్ మందులపై 100 శాతం దిగుమతి సుంకాలు విధిస్తున్నట్లు ప్రకటించారు. వీటితో పాటు కిచెన్ క్యాబినెట్, బాత్‌రూమ్ పరికరాల పై 50శాతం, అప్‌హోల్‌స్టర్డ్ ఫర్నిచర్‌పై 30 శాతం, భారీ ట్రక్కులపై 25 శాతం సుంకాలు విధిస్తున్నామనిచెప్పారు. అక్టోబర్ 1 నుంచే ఈ టారిఫ్స్ అమలులోకి వస్తాయని తెలిపారు. ఈ సుంకాలతో భారత్‌పై తీవ్ర ప్రభావం పడనుంది. భారత ఫార్మా ఉత్పత్తుల ఎగుమతులకు అమెరికానే అతిపెద్ద మార్కెట్‌గా ఉంది. నిఫ్టీ 130 పాయింట్లు కోల్పోయి 24,760 వద్ద ట్రేడవుతోంది. 2023-24లో భారతదేశం అమెరికాకు మొత్తం 27.9 బిలియన్ డాలర్ల విలువైన ఉత్పత్తులను ఎగుమతి చేసింది. అయితే, లార్సెన్, టాటా మోటార్స్, హీరో మోటోకార్ప్ వంటి ఆటో రంగంలోని కొన్ని షేర్లు స్వల్ప లాభాల్లో కొనసాగుతుండటం గమనార్హం.



## బీఆర్ఎస్ అభ్యర్థిగా జూబ్లీహిల్స్ బరిలో మాగంటి సునీత



**హైదరాబాద్,సెప్టెంబర్26:** జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గానికి జరగనున్న ఉపఎన్నికలో పోటీ చేసే తమ పార్టీ అభ్యర్థిని బీఆర్ఎస్ ఖరారు చేసింది.దివంగత సిట్టింగ్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ అర్ధాంగి మాగంటి సునీతను అభ్యర్థిగా నిలబెడుతున్నట్లు పార్టీ అధినేత కేసీఆర్ అధికారికంగా ప్రకటించారు.గోపీనాథ్ కుటుంబానికి ప్రాధాన్యత మాగంటి గోపీనాథ్ ఆకస్మిక మరణంతో జూబ్లీహిల్స్ లో ఉప ఎన్నిక అనివార్యమైన సంగతి తెలిసిందే.ఈ నేపథ్యంలో పార్టీలో సీనియర్ నేతగా,నియోజకవర్గ ప్రజల మన్ననలు పొందిన గోపీనాథ్ కుటుంబానికే ప్రాధాన్యత ఇవ్వాలని బీఆర్ఎస్ నాయకత్వం నిర్ణయించింది.పార్టీకి,జూబ్లీహిల్స్ ప్రజలకు మాగంటి గోపీనాథ్ అందించిన సేవలను గౌరవిస్తూ,ఆయన భార్యకు టికెట్ కేటాయించి నట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి.కేసీఆర్ వ్యూహం నియోజకవర్గ ప్రజల ఆకాంక్షలు,పార్టీ శ్రేణుల అభిప్రాయాలను పరిగణనలోకితీసుకున్న తర్వాతే కేసీఆర్ ఈ నిర్ణయం తీసుకున్నారని తెలుస్తోంది.ఈనిర్ణయం ద్వారా మాగంటి గోపీ నాథ్ కుటుంబానికి పార్టీ అండగా నిలుస్తుందనే బలమైన సంకేతాలను పంపినట్లయింది.



## ఉక్రెయిన్ డ్రోన్ల దాడులతో రష్యాలో ఇంధన కొరత

రష్యా ఉక్రెయిన్‌ల మధ్య మూడున్నర సంవత్స రాలుగా యుద్ధం కొనసాగుతూనే ఉంది. ఉక్రెయిన్ లోని గ్రామాలను రష్యా దాదాపు 70శాతం తన స్వాధీనంలోకి తెచ్చుకుంది. అంతేకాక ఉక్రెయిన్, రష్యాలో ఇంధన కొరత సృష్టించేందుకు సుదూర ప్రణాళికతో రష్యా చమురు కేంద్రాలపై దాడులకుపాల్పడింది.అంతే కాక ఉక్రెయిన్ డ్రోన్ల నిరంతర వాడుల కారణంగా రష్యాలో ఇంధన సరఫరావ్యవస్థలు ఘోరంగా పాడైపోయాయి.దీనివల్ల చమురు కొరత ఏర్పడింది. దీన్ని నివారించేందుకు రష్యా అధ్యక్షుడు పుతిన్ జూన్ మొదటి వారంలోనే రష్యానుంచి అన్నిరకాల ఇంధన ఎగుమతులను నిలిపివేయమని ఆదేశించింది.ఈ నిషేధం సంవత్సరాంతం వరకు కొనసాగుతుంది.యుద్ధాన్ని కొనసాగిస్తా.పుతిన్ కీవ్ ఎండాకాలం మొత్తం రష్యాచమురు శుద్ధి కేంద్రాలు,పంపింగ్ కేంద్రాలు,ఇంధన డిమాండ్ గణనీయంగా పెరుగుతుంది.ఎందుకంటే ప్రజలు ఎక్కువగా ప్రయాణాలు చేస్తారు.రెండుదేశాల మధ్య యుద్ధం నివారణకు జెలెన్ స్కీ నిత్యం ట్రంప్‌తో చర్యలు జరుపుతున్నారు.కానీ పుతిన్ మాత్రం యుద్ధాన్ని ఆపబోనని వెల్లడిస్తున్నారు.ఉక్రెయిన్ పూర్తిగా తమ స్వాధీనంలోకి తెచ్చుకునేంత వరకు యుద్ధాన్ని కొనసాగిస్తామని చెప్పారు.

## దొంగతనం కేసులో మహిళను చితకొట్టిన యజమాని.. అయితే సీన్ రివర్స్



**బెంగళూరు,సెప్టెంబర్26:**బెంగళూరులో జరిగిన ఒక దారుణ సంఘటన ఇప్పుడు ప్రజల్లో తీవ్ర ఆందోళన రేకెత్తిస్తోంది.నగరంలోని ఒక ప్రసిద్ధ చీరల షాపులో మహిళ ఒక పెద్ద మొత్తంలో చీరలను దొంగిలించిందని షాపు యజమాని ఆరోపించారు.చీరలు కొనుగోలు చేస్తానంటూ ఓ దుకాణంలోకి వెళ్లిన మహిళ.అక్కడే చాలా సేపు ఉండి రూ.90 వేల విలువ చేసే చీరలు దొంగిలించింది.ఈ విషయం గుర్తించిన షాపు యజమాని,అతని సిబ్బంది మహిళను నడి రోడ్డుపైకి ఈడ్చుకొచ్చారు.ఆపై అత్యంత దారుణంగా కొట్టారు.కాళ్లతో తన్నుతూ.తీవ్ర పదజాలంతో దూషించారు.ఇందుకు సంబంధి ంచిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో.ఈ చర్యపై ప్రజలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు.ఇందుకు సంబంధించిన వీడియో దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో ప్రస్తుతం వైరల్‌గా మారాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..బెంగళూరు అవెన్యూ రోడ్డులోని "మాయా సిల్క్స్ శారీస్" అనే వస్త్ర దుకాణంలోకి ఈ నెల 20వ తేదీన ఓ మహిళ ప్రవేశించింది. దుకాణదారుల కళ్లుగప్పి సుమారు రూ.91,500 విలువ చేసే 61 చీరలు ఉన్న ఒక కట్టను ఆమె దొంగిలించింది.ఈ దృశ్యాలు అక్కడి సీసీటీవీ కెమెరాల్లో రికార్డయ్యాయి. దీనిపై దుకాణం యజమాని సిటీ మార్కెట్ పోలీసులకు ఫిర్యాదు చేయగా, వారు కేసు నమోదుచేసి దర్యాప్తు ప్రారంభించారు. అయితే, మరుసటి రోజే ఆ మహిళ మళ్లీ అదే దుకాణం వద్ద కనిపించడంతో యజమాని,అతని సిబ్బంది ఆమెను పట్టుకున్నారు.దొంగిలించిన చీరల గురించి నిలదీస్తూ,ఆమెను నడిరోడ్డుపైకి ఈడ్చుకొచ్చి విచక్షణారహితంగా దాడి చేశారు. కాళ్లతోతంతూ,తీవ్ర పదజాలంతో దూషించారు.

# అవతార్ 3 ట్రైలర్ హైలైట్స్




**హాలీవుడ్,సెప్టెంబర్26:** హాలీవుడ్ లో ప్రముఖ దర్శకుడు జేమ్స్ కామెరూన్ రూపొందించిన అద్భుతమైన చిత్రం "అవతార్ సిరీస్ మరోసారి ప్రేక్షకుల ముందుకు వచ్చేది అవతార్: ఫైర్ అండ్ యాష్ అనే మూడవ భాగంతో.ఈ చిత్రం ట్రైలర్ విడుదల చేయబడింది, ప్రత్యేకంగా తెలుగు భాషలో కూడా ట్రైలర్ అందుబాటులోకి వచ్చింది.తెలుగు సినీ అభిమానుల్లో ప్రత్యేకమైన ఉత్సాహాన్ని రేకెత్తించింది.ఈ సిరీస్ ఇప్పటివరకు చూపిన విజువల్ ఎఫెక్ట్స్, ప్రాచుర్యం, కథానాయకత్వం సినిమావారిని మాయ చేసినట్లే, మూడవ భాగం కూడా ప్రేక్షకుల కోసం కొత్తగా,ఆసక్తికరంగా ఉంది.ఈసారి యాష్ పీపుల్అనే భయంకరమైన అగ్ని గిరిజన తెగను పరిచయం చేశారు.అత్యంత శక్తివంతమైన విజువల్ ఎఫెక్ట్స్‌తో వీరు అగ్నిని ఆరాధిస్తూ.యుద్ధానికి దుర్మార్గమైన రీతిలో సిద్ధపడే తెగగా ట్రైలర్‌లో చూపించారు.పండోరా భవిష్యత్తుకు వీరు ప్రధాన ముప్పుగా నిలవనున్నారు.ట్రైలర్‌లో జేక్ సుల్లీ, నేటిరీతమ కొడుకు నెటియమ్‌ని కోల్పోయిన తర్వాత వారి కుటుంబం ఎదుర్కొంటున్నవేదన,కోపం, ప్రతీకారం అనే అంశాలు భావోద్వేగపూరితంగా చూపబడ్డాయి.కుటుంబ బంధాలమధ్య పెరిగినఉద్రిక్తతలు,నమ్మకాలు,త్యాగాలు మూవీ సగం స్టోరీని ముందుకు నడిపిస్తాయని ట్రైలర్ సంకేతాలు ఇస్తోంది.అగ్ని పర్వతాలు, లావా ప్రవాహాలు, కొత్త జీవ జాతులు,అత్యంత శక్తివంతమైన విజువల్ ఎఫెక్ట్స్‌తో ఈ ట్రైలర్ అబ్బురపరిచింది. ప్రపంచ సినీ ప్రేక్షకులకు మళ్లీ ఓ విజువల్ వండర్‌ను చూపించడానికి జేమ్స్ కామెరూన్ సిద్ధమవుతున్నాడని స్పష్టమవుతోంది.ఈ సినిమా 2025 డిసెంబర్ 19న ప్రపంచ వ్యాప్తంగా విడుదలకానుంది.తెలుగుతోపాటుహిందీ,తమిళం,కన్నడ, మలయాళ భాషల్లోనూ ఈ చిత్రం విడుదల కానుంది.ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల్లో అంచనాలు పీక్స్‌కి భారతీయ సినీ అభిమానుల్లో ఇప్పటికే ఈ ట్రైలర్ పట్ల మంచి స్పందన కనిపిస్తోంది.అవతార్: ఫైర్ అండ్ యాష్ ట్రైలర్ విడుదలతో ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల్లో అంచనాలు పీక్స్‌కి చేరాయి.భావోద్వేగాలు,యాక్షన్,విజువల్స్ అన్నింటినీ సమపాళ్లలో కలిపి ఈ చిత్రం పండోరా ప్రపంచాన్ని మరోసారి ప్రేక్షకుల మనసుల్లో నిలిచిపోయే ప్రయత్నం చేస్తున్నారు మేకర్స్.

# పవన్ కళ్యాణ్ మూవీ రికార్డు ఓపెనింగ్, 1.... కోట్లు దాటింది

**టాలీవుడ్,సెప్టెంబర్26:**పవన్ కళ్యాణ్ తన కెరీర్‌లోనే కాకుండా ఇండియన్ సినిమా చరిత్రలో ఏడవ అతిపెద్ద ఓపెనింగ్‌ను నమోదు చేశారు.ఈ చిత్రం, ఆయన కొంతకాలం తర్వాత చివరిగా చేస్తున్న సినిమా కావచ్చని భావిస్తున్నారు.అయినప్పటికీ,ఇదిపాన్ ఇండియా సినిమాకాకపోయినా,చరిత్రలోనే అతిపెద్ద ఓపెనింగ్ సాధించింది.తొలి రోజే ప్రపంచవ్యాప్తంగా ..150 కోట్ల మార్క్ దాటింది.మూవీ వరల్డ్‌వైడ్ కలెక్షన్:ఈ సినిమా టికెట్ కౌంటర్ వద్దఊహించని రీతిలోఆరంభం చేసుకుంది.ట్రేడ్‌ట్రాకర్‌ప్రకారం,ఇండియాలో పేడ్ ప్రీవ్యూల ద్వారా 20.25 కోట్లు నెట్ సంపాదించింది.ఆ తర్వాత తొలి రోజు మరో 70.75 కోట్లు వసూలు చేసి, మొత్తం.91 కోట్లు నెట్ (100 కోట్ల గ్రాస్ పైగా)కలెక్ట్ చేసింది.ఓవర్సీస్ కలెక్షన్స్:నార్త్ అమెరికా,సౌత్ఈస్ట్ ఏషియాలో ఈ సినిమా దుమ్మురేపింది. అమెరికాలో మాత్రమే పేడ్ ప్రీమియర్స్ ద్వారా 3 మిలియన్ (26 కోట్లు) వసూలు చేసింది. మొత్తం ఓవర్సీస్ ఓపెనింగ్ గ్రాస్ సుమారు 6 మిలియన్ (50 కోట్లు)గా అంచనా.దీనితో వీబి వరల్డ్‌వైడ్ ఓపెనింగ్ 155 కోట్లు చేరింది.ఇండియన్ సినిమా చరిత్రలో ఇది టాప్ 10 ఓపెనర్లలో ఒకటిగా నిలిచింది,ర్యాంక్ 7వ స్థానంలో ఉందని చెబుతున్నారు.ఫైనల్ నంబర్స్ శుక్రవారం మధ్యాహ్నం వచ్చే వరకు ఇంకా క్లారిటీ రానుంది.రికార్డులు:సినిమాఇప్పటికే (116 కోట్లు),(128 కోట్లు),(143 కోట్లు),(153 కోట్లు) వంటి బ్లాక్‌బస్టర్ల ఓపెనింగ్‌లను అధిగమించింది. అంటే పవన్ కళ్యాణ్, రణబీర్ కపూర్, షారుక్ ఖాన్, విజయ్, రజినీకాంత్ వంటి స్టార్ హీరోల ఓపెనింగ్ రికార్డులను దాటేశారు.ఇప్పుడు ఈ సినిమా (158 కోట్లు)2 (159 కోట్లు) కంటే ఎక్కువ వసూలు చేసిందా లేదా అనేది ఫైనల్ లెక్కల తర్వాత తెలుతుంది.అయితే టాప్ 3 మాత్రం వీబికు అందనివి.274 కోట్లు (అత్యధికం)-223 కోట్లు 2-215 కోట్లు సినిమా గురించి:సుజీత్ దర్శకత్వం వహించిన వీబిలో పవన్ కళ్యాణ్‌తో పాటు ఎమ్రాన్ హాష్మి, ప్రియాంక మోహన్, శ్రీయ రెడ్డి, అర్జున్ దాస్,ప్రకాశ్ రాజ్ ముఖ్య పాత్రల్లో నటించారు.ఈ సినిమా కథ ఓ గ్యాంగ్‌స్టర్ ఓజాస్ గంభీర (పవన్ కళ్యాణ్) చుట్టూ తిరుగుతుంది.10 ఏళ్ల తర్వాత ముంబైకి తిరిగి వచ్చిన ఆయన,మరో క్రైమ్‌బాస్ ఓమీభౌ (ఎమ్రాన్ హాష్మి)ని ఎదుర్కోవడానికి సిద్ధమవుతాడు.



# నేడే భారత్, శ్రీలంక మ్యాచ్




**న్యూఢిల్లీ,సెప్టెంబర్26:**ఆసియా కప్ 2025లో భాగంగా జరుగుతున్న సూపర్4 మ్యాచ్‌లలో చివరి పోరు ఈ రోజు భారత్, శ్రీలంక జట్ల మధ్య దుబాయ్‌లో జరగనుంది. ఇప్పటికే భారత్ ఫైనల్ బెర్త్ ఖాయం చేసుకున్నా,ఈ మ్యాచ్‌లో కూడా గెలిచి సత్తా చాటుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇక శ్రీలంక విషయానికొస్తే,టోర్నీ సెమీ ఫైనల్ రేసు నుంచి తప్పుకున్నప్పటికీ, చివరి మ్యాచ్‌లో గెలిచి గౌరవప్రదంగా బయటకు రావాలని సంకల్పించింది.ఈ సందర్భంలోనే శ్రీలంక మాజీ కెప్టెన్,జట్టులో కీలక ఆటగాడైన దసున్ శనక బలమైన ప్రకటన చేశాడు.భారత్ అత్యుత్తమ జట్టు అయినప్పటికీ శ్రీలంక వెనకడుగు వేయదని అన్నారు. శ్రీలంక ప్రయాణం అనుకున్న దానికంటే ముందే ముగిసినప్పటికీ.తమ జట్టుకు ఇంకా చాలా చేయగలిగే సామర్థం ఉందని మాజీ కెప్టెన్ దసున్ శనక వెల్లడించారు.దుబాయ్‌లో భారత్‌తో జరిగే తమ చివరి సూపర్4 మ్యాచ్‌కు ముందు దసున్ శనక మాట్లాడుతూ.డిఫెండింగ్ టీ20 ఆసియా కప్ ఛాంపియన్‌గా తమ ప్రతిష్టను నిలబెట్టుకోవడానికి తమ జట్టు దృఢ నిశ్చయంతో ఉందని చెప్పారు.భారత్‌కు హెచ్చరిక జారీ చేస్తూ దసున్ శనక ఇలా అన్నారు.భారత్ అత్యుత్తమ జట్టు అయినప్పటికీ,శ్రీలంక వెనుకడుగు వేయదు.టీ20 ప్రపంచ కప్‌కు ముందు తమను తాము నిరూపించుకోవడానికి ఇది మాకు మంచి అవకాశం.అని శనక అన్నారు.టోర్నమెంట్ నుంచి నిష్క్రమించిన చరిత్ అసలంక టీమిండియా ఇప్పటికే ఫైనల్లో పాకిస్తాన్‌తో తలపడటం ఖాయం కావడంతో.. శ్రీలంకతో జరిగే తమ చివరి సూపర్4 మ్యాచ్‌లో పాయింట్లు లేదా క్వాలిఫికేషన్ గురించి భారత జట్టుకు చింత లేదు.శుక్రవారం శ్రీలంకతో జరిగే ఈ మ్యాచ్.. సూర్యకుమార్ యాదవ్ జట్టుకు కేవలం ఫలితం కోసమే కాదు.వచ్చే ఏడాది జరగనున్న టీ20 ప్రపంచ కప్ 2026కు ముందు తమ లయ,ఆత్మవిశ్వాసం,లోపాలను సరిదిద్దుకోవడానికి ఒక అవకాశంగా ఉంటుంది.ఇక శ్రీలంక విషయానికొస్తే.వారికి మిగిలింది కేవలం ఆత్మగౌరవం మాత్రమే. వరుసగా రెండు ఓటముల తర్వాత టోర్నమెంట్ నుంచి నిష్క్రమించిన చరిత్ అసలంక సేన దుబాయ్ నుంచి నిరాశతో తిరిగి వెళ్లాలని కోరుకోవడం లేదు. భారత్‌తో మ్యాచ్‌కు ముందు శ్రీలంక ఆటగాడు దసున్ శనక.భారత్ ఈ టోర్నమెంట్‌లో అత్యుత్తమ ప్రత్యర్థి అని అంగీకరించారు.దురదృష్టవశాత్తు టోర్నమెంట్ నుంచి బయట ఉన్నాం కానీ వెంటనే శ్రీలంక కూడా వెనక్కి తగ్గదని స్పష్టం చేశారు."మేము ఒక మంచి మ్యాచ్ ఆశిస్తున్నాం.మేము మా సామర్థ్యాన్ని నిరూపించుకోవాలి. మేము ఇంకా చాలా మంచి జట్టే.కానీ దురదృష్టవశాత్తు టోర్నమెంట్ నుంచి బయట ఉన్నాం. కానీ మా ముందు ప్రపంచ కప్ ఉంది,కాబట్టి భారత్‌తో ఈ పోరు ఒక మంచి మ్యాచ్ అవుతుంది.అందుకే దుబాయ్ నుండి వెళ్లే ముందు ఈ పోటీలో తమను తాము నిరూపించుకోవడానికి మాకు అవకాశం ఉంది"అని దసున్ శనక అన్నారు.సూర్యకుమార్ యాదవ్ ఫామ్ సరిగా లేనప్పటికీ, అతను ఒక పెద్ద మ్యాచ్ ప్లేయర్ అని దసున్ శనక అభివర్ణించారు.దీనితో పాటు అభిషేక్ శర్మ అద్భుతమైన ప్రదర్శనను ఆయన ప్రశంసించారు.అభిషేక్ శర్మ ఐపీఎల్ నుంచి అద్భుతమైన ఫామ్‌లో ఉన్నాడని ఆయన అన్నారు.బ్యాటింగ్ ఎక్కువగా అభిషేక్ శర్మ చుట్టూనే తిరుగుతోంది.భారత బ్యాటింగ్ ఎక్కువగా అభిషేక్ శర్మ చుట్టూనే తిరుగుతోంది. అతను 200 కంటే ఎక్కువ స్ట్రైక్ రేట్‌తో 248 పరుగులు చేసి టోర్నమెంట్‌లో అద్భుతంగా రాణించాడు.అతడితో పాటు సంజు శాంసన్ ఇబ్బంది పడ్డాడు. తిలక్ వర్మ, శుభ్‌మన్ గిల్ కూడా తక్కువ పరుగులు చేశారు.కాగా కెప్టెన్ సూర్యకుమార్ నాలుగు ఇన్నింగ్స్‌లలో కేవలం 59 పరుగులు మాత్రమే చేయగలిగాడు.

# బన్నీ వల్లే డ్యాన్స్ క్వీన్ అయ్యా: స్టార్ హీరోయిన్

**టాలీవుడ్,సెప్టెంబర్26:**టీనేజ్ వయసులోనే హీరోయిన్‌గా టాలీవుడ్‌లో అడుగు పెట్టిన మిల్కీ బ్యూటీ తమన్నా భాటియా ఇప్పుడు ఓ ప్రత్యేకమైన స్థానాన్ని సంపాదించుకుంది.అగ్ర హీరోలతో పాటు ఎన్నో హిట్ చిత్రాల్లో నటించి తనకంటూ ఓ ఇమేజ్‌ని ఏర్పరుచుకుంది.అయితే ఈ మధ్యకాలంలో తమన్నా తీసుకున్న కొత్త మలుపు అందరి దృష్టిని ఆకర్షిస్తోంది.ఐటెమ్ సాంగ్స్‌కి సంబంధించి మేకర్స్ మొదట గుర్తుకు తెచ్చుకునే పేరు ఇప్పుడు తమన్నానే అయింది.35 ఏళ్లు దాటినా కూడా తమన్నా గ్లామర్,ఎనర్జీతో ఇప్పటికీ కుర్రకారుని కట్టిపడేస్తుంది. పాలమీగడలాగా కనిపించే అందం,అద్భుతమైన స్టెప్పులు,ఆకట్టుకునే స్క్రీన్ ప్రెజెన్స్ ఈ కారణంగానే టాలీవుడ్ నుండి బాలీవుడ్ వరకు ఆమెకు డిమాండ్ పెరిగిపోతోంది.అసలు తమన్నా డ్యాన్స్,క్రేజ్ చూసి తోటి హీరోయిన్లు సైతం అసూయ పడుతుంటారు.కెరీర్లో తొలినాళ్లలో పెద్దగా డ్యాన్స్ మీద కాన్సన్‌ట్రేట్ చేయని తమన్నా.. ఇప్పుడు అదిరే స్టెప్పులతో దుమ్మురేపుతోంది.అసలు డ్యాన్స్ మీద ఆమెకు అంతలా పట్టు ఎలా దొరికింది, అందుకు ఇన్‌స్పిరేషన్ ఎవరు అన్నది ప్రేక్షకులకి ఎప్పుడూ ఆసక్తికరమే. అందుకు కారణం ఎవరో తాజా ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చింది తమన్నా.నేను చాలా కష్టపడి ఆ స్టెప్పులు నా కెరీర్ ప్రారంభంలో తెలుగు,తమిళ భాషల్లో వరుసగా సినిమాలు చేస్తూ, ప్రతి సినిమాలోనూ కనీసం నాలుగు,ఐదు పాటల్లో డ్యాన్స్ చేసేదాన్ని. కానీ "బద్రీనాథ్ చిత్రంలో నటిస్తున్నప్పుడు అల్లు అర్జున్ నన్ను కొత్త రీతిలో చూసేలా చేశాడు.చాలా క్లిష్టమైనస్టెప్పుల్నిప్రయత్నించమనిప్రోత్సహించాడు. ఫ్లోర్ మీద చేసే మూమెంట్స్‌ని నేనూ తప్పనిసరిగా చేయాలని సలహా ఇచ్చాడు.అంతేకాదు, దర్శకుడికి కూడా నేను బాగా డ్యాన్స్ చేస్తానని, దానికి తగ్గట్టే కఠినమైన స్టెప్పులు ఇవ్వాలని చెప్పాడు. దాంతో నేను చాలా కష్టపడి ఆ స్టెప్పులు సాధన చేసి మంచి పేరును తెచ్చుకున్నా అని గుర్తు చేసుకుంది.బద్రీనాథ్ సినిమా తర్వాతతనకు భారీగాఅవకాశాలు వచ్చాయని, ముఖ్యంగా స్పెషల్‌సాంగ్స్ తనకుప్రత్యేకమైనఇమేజ్‌తెచ్చిపెట్టాయని,అందరూ తనను డాన్సింగ్ క్వీన్ అని పిలవడం మొదలుపెట్టారని తెలిపింది.ఆయన స్థాయికిచేరుకోవడం అసాధ్యమే అల్లుఅర్జున్‌డ్యాన్స్‌లోఒకఇన్‌స్పిరేషన్.ఆయన ఇచ్చిన సలహాని పాటించడం వల్లే ఇప్పటికీ నేను ఇండస్ట్రీలో కొనసాగుతున్నాను.కృషి,పట్టుదలే ఆయన్ని పాన్ ఇండియా స్టార్‌గా మార్చింది.ఆయన స్థాయికి చేరుకోవడం అసాధ్యమే అయినా.ఆయన్నుంచి నేర్చుకున్న క్రమశిక్షణ నాకు ఎంతో ఉపయోగపడింద్ధి అని తెలిపింది.



# ఆసియా కప్ ఫైనల్లో భారత్-పాకిస్థాన్ పోరు



**దుబాయ్,సెప్టెంబర్26:**క్రికెట్ అభిమానులు ఎప్పటినుంచో ఎదురుచూస్తున్న క్షణం చేరుకుంది. ఆసియా కప్ చరిత్రలో తొలిసారి భారత్, పాకిస్థాన్ జట్లు టైటిల్ కోసం ఫైనల్లో తలపడనున్నాయి. పాకిస్థాన్ బంగ్లాదేశ్‌పై 11 పరుగుల తేడాతో గెలిచి ఫైనల్ బెర్త్‌ను దక్కించుకుంది. చివరి దశలో పాక్ బౌలర్ల అద్భుత ప్రదర్శనతో ఈ విజయం సాధ్యమైంది.ముందుగా బ్యాటింగ్ చేసిన పాకిస్థాన్ 135 పరుగులు చేసింది.బంగ్లాదేశ్‌కు 136 పరుగుల లక్ష్యం నిర్దేశించింది. బంగ్లా బౌలర్ల క్రమశిక్షణాయుత బౌలింగ్ ముందు పాక్ బ్యాటర్లు పరుగులుచేయడానికి కష్టపడ్డారు.తస్కిన్ అహ్మద్ (3/28)పాక్ టాప్‌ఆర్డర్‌ను కుదిపేశాడు.అయినప్పటికీ, మహమ్మద్ హారిస్(31),నవాజ్(25) జట్టును కొంతవరకు నిలబెట్టారు.నిర్ణీత 20 ఓవర్లలో పాక్ 8 వికెట్ల నష్టానికి 135 పరుగులు చేసింది.2025 : ఆసియా కప్ ఫైనల్లో భారత్-పాకిస్థాన్ పోరు2025 ఆసియా కప్ ఫైనల్లో భారత్-పాకిస్థాన్ పోరు బంగ్లాదేశ్ ఇన్నింగ్స్ కుప్పకూలింది లక్ష్యాన్ని చేధించేందుకు బరిలోకి దిగిన బంగ్లాదేశ్ ఆరంభంలోనే తడబాటు చెందింది. పాకిస్థాన్ స్టార్ పేసర్ షాహీన్ అఫ్రిది తొలి ఓవర్లోనే పర్వేజ్ ఎమోన్‌ను డకౌట్‌గా వెనక్కి పంపాడు. మరోవైపు హారీస్ రవూఫ్ చెలరేగడంతో పవర్‌ప్లే ముగిసేసరికి బంగ్లా స్కోరు 36/3గా నిలిచింది. తర్వాతి ఓవర్లలో సయీం ఆయూబ్, నవాజ్ కూడా వికెట్లు తీసి ఒత్తిడి పెంచారు.ఒక దశలో బంగ్లాదేశ్ పూర్తిగా కష్టాల్లో పడింది. షమీమ్ హుస్సేన్ (30) కొంత ప్రతిఘటించినా ఫలితం లేకపోయింది. చివరికి నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 124 పరుగులకే కుప్పకూలింది.

# ఓటీటీలోకి శివకార్తికేయన్ సినిమా.. ఎప్పుడంటే?

**టాలీవుడ్,సెప్టెంబర్26:**తమిళ సినీ రంగంలో యువ హీరో శివ కార్తికేయన్,తన ప్రత్యేకమైన నటనతో ప్రేక్షకుల మనసులు గెలుచుకున్నాడు. తాజాగా ఆయన నటించిన మదరాసి సినిమా పెద్ద విజయాన్ని అందుకుంది. గతంలో అమరన్ వంటి బ్లాక్‌బస్టర్ ఇచ్చిన శివకార్తికేయన్, ఇప్పుడు ఈ సినిమా ద్వారా మరోసారి తన మార్కెట్ ని నిరూపించుకున్నాడు.మురుగదాస్ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం సెప్టెంబర్ 05న ప్రేక్షకుల ముందుకువచ్చి బాక్సాఫీస్ వద్ద మంచి విజయం సాధించడమే కాకుండా రూ.80 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది. అయితే తాజాగా ఈ చిత్రం ఓటీటీ అనౌన్స్‌మెంట్‌ను పంచుకుంది. ప్రముఖఓటీటీ వేదిక అమెజాన్‌ప్రైమ్ వీడియోలో ఈచిత్రం అక్టోబర్01 నుంచి స్ట్రీమింగ్‌కాబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది.కథేంటంటే ఇందులో డెల్యూజన్ డిజార్డర్ (బాధలో ఉన్న అందరూ తన ఫ్యామిలీ మెంబర్స్ అనుకొని బాధ పడటం)తో సతమతమయ్యే యువకుడి పాత్రలో హీరోశివకార్తికేయన్ అదరగొట్టాడు.అలాగే విలన్‌గా విద్యుత్ జమాల్ మెప్పించాడు. బిజు మేనన్,విక్రాంత్,షబ్బీర్‌కారెక్కల్, అడుకళం నరేన్ తదితరులు ప్రధాన పాత్రలు పోషించారు. అనిరుధ్ రవిచందర్ సంగీతమందించారు.ఈ సినిమా అక్టోబర్ 1 నుంచి అమెజాన్ ప్రైమ్ వేదికగా స్ట్రీమింగ్ కానుంది.ఈ విషయాన్ని హీరో శివ కార్తికేయన్‌తో వీడియో ద్వారా అనౌన్స్ చేశాడు.తమిళంతో పాటు తెలుగు, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో మదరాసి సినిమా స్ట్రీమింగ్ కానుంది.యాక్షన్ థ్రిల్లర్ సినిమాలు చూడాలనుకునేవారికి ఈ మూవీ ఒక మంచి ఛాయిస్ అని చెప్పవచ్చు.




# కేసీఆర్ ఆరోగ్యంపై కీలక ప్రకటన చేసిన బీఆర్ఎస్



**హైదరాబాద్,సెప్టెంబర్26:**బీఆర్ఎస్ అధినేత,మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తీవ్ర అనారోగ్యానికి గురయ్యారని, మెరుగైన చికిత్స కోసం ఆయనను హైదరాబాద్‌కు తరలిస్తున్నారంటూ ఈ రోజు ఉదయం నుంచి కొన్ని మీడియా ఛానళ్లలో వార్తలు వచ్చాయి.ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ వెంటనే స్పందించింది. కేసీఆర్ ఆరోగ్యం గురించి కొందరు ఫేక్ వార్తలు పుట్టిస్తున్నారని ప్రకటించింది.ఈ తప్పుడు ప్రచారాలను ఎట్టి పరిస్థితుల్లోనూ నమ్మవద్దని పార్టీ తన అధికారిక సోషల్ మీడియా ఖాతాల్లో పోస్ట్ చేసింది.బీఆర్ఎస్ నేతలతో కేసీఆర్ సమావేశంకేసీఆర్ పూర్తి ఆరోగ్యంగా ఉన్నారని పార్టీ నేతలు తెలిపారు.నేడు ఎర్రవల్లిలోని తన నివాసంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తో పాటు సీనియర్ నేతలు, మాజీ మంత్రులు హరీష్ రావు, మహమూద్ అలీ, పద్మారావు గౌడ్, సబితా ఇంద్రారెడ్డితో సమావేశమయ్యారని పార్టీ వెల్లడించింది. ఈ సందర్భంగా వారు సమావేశమైన వీడియో కూడా బయటకు వచ్చింది. మీడియా సంస్థలు వాస్తవాల ఆధారంగా మాత్రమే వార్తలు ప్రసారం చేయాలని బీఆర్ఎస్ విజ్ఞప్తి చేసింది.ఫామ్ హౌస్‌కే పరిమితం, తరచూ వార్తలు గత అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత కేసీఆర్ ఎక్కువగా ఎర్రవల్లిలోని ఫామ్ హౌస్‌లోనే ఉంటున్నారు.మధ్యలో కాలు విరిగినప్పుడు కొద్ది రోజులు హైదరాబాద్‌లోని నందినగర్ నివాసంలో విశ్రాంతి తీసుకున్నారు.అక్కడే ముఖ్య నేతలతో సమావేశమవుతూ దిశానిర్దేశం చేస్తున్నారు.ఈ నేపథ్యంలో అనేకసార్లు ఆయన ఆరోగ్యంపై వార్తలు వచ్చాయి. ఇటీవల ఆయన ఏఐజీ ఆస్పత్రిలో చేరి చికిత్స తీసుకున్నప్పుడు కూడా పెద్ద ఎత్తున చర్చ జరిగింది.ఈ రోజు ఉదయం కూడా కేసీఆర్ అనారోగ్యానికి గురయ్యారంటూ వార్తలు రావడంతో బీఆర్ఎస్ శ్రేణుల్లో ఆందోళన వ్యక్తం అయింది.జూబ్లీహిల్స్ అభ్యర్థి ప్రకటన ఈ రోజు బీఆర్ఎస్ జూబ్లీహిల్స్ ఉపఎన్నిక అభ్యర్థిని ఖరారు చేస్తూ కేసీఆర్ ప్రకటన విడుదల చేశారు.ఈ క్రమంలోనే ఆయన సీనియర్ నేతలతో సమావేశమయ్యారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఈరోజు సాయంత్రం 5 గంటలకు తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడనున్నారు.ఈ సందర్భంగా పార్టీ వ్యూహాలు,జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై ఆయన మాట్లాడే అవకాశం ఉందని తెలుస్తోంది.

# ఉద్యోగులకు వర్క్ ఫ్రమ్ హోం

**హైదరాబాద్,సెప్టెంబర్26:**హైదరాబాద్ లో వర్షాల కారణంగా ట్రాఫిక్ సమస్యలు,ప్రజల భద్రతా దృష్ట్యా వివిధ కంపెనీల ఉద్యోగులకు వర్క్ ఫ్రమ్ హోం ఇవ్వాలని ట్రాఫిక్ పోలీసులు సూచించారు. గురువారం అర్ధరాత్రి నుంచి హైదరాబాద్ లోని పలు ప్రాంతాల్లో ఎడతెరపి లేకుండా వాన కురుస్తోంది.శుక్రవారం కూడా పడుతుండడంతో సైబరాబాద్ ట్రాఫిక్ పోలీస్ విభాగం అప్రమత్తమైంది.దీంతో కంపెనీల ఉద్యోగులకు వర్క్ ఫ్రమ్ హోమ్ ఇవ్వాలని తెలిపింది. ప్రస్తుత పరిస్థితిని అర్థం చేసుకుని సహకరించాలని కోరింది.ఈ మేరకు ఎక్స్ పోస్ట్ చేసింది.అలాగే హైదరాబాద్ లో ట్రాఫిక్ అప్డేట్స్ ఇస్తుంది.ఉదయం నుంచి దంచికొడుతున్న వర్షాలు హైదరాబాద్ నగరం మొత్తం శుక్రవారం ఉదయం వర్షం దంచికొడుతున్నది. రోడ్లన్నీ జలమయమయ్యాయి. పలుచోట్ల ట్రాఫిక్ జామ్ అయింది.దీంతో వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. భారీ వర్షాల కారణంగా సీఎస్, ఉన్నతాధికారులతో సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. లోతట్టు ప్రాంతాలను గుర్తించి ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం నుంచి కూడా తెలంగాణలోని పలు జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు పడనున్నట్లు వాతావరణశాఖ తెలిపింది.